జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 06-10-2025 పేజీలు : 13

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి




- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్-కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు మాజీ సర్పంచ్‌లు
- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన విప్

# కాంగి‘రేసు’లో... నెగ్గేదెవరు..

వివరాలు 9లో...

హుజురాబాద్, అక్టోబర్ 04, ప్రజాజ్యోతి : కాంగ్రెస్ అంటేనే వర్గ విభేదాలు అన్న పదానికి నిదర్శనంగా ఈ ప్రాంతం నిలుస్తుంది. హుజురాబాద్ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు తప్పడం లేదు. హుజురాబాద్ నియోజకవర్గం లో గతంలో ఇన్చార్జిగా పనిచేసిన నాయకుడు ఓవైపు... ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న నాయకుడు మరోవైపు... రాజకీయాలను చేస్తుండడంతో కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు అయోమయంలో పడుతున్నారు.



- బల్మూరి వర్సెస్ ఒడితెల
- బల్మూరి వరస పర్యటనల వెనుక ఆంతర్యం ఏంటి... ?
- వర్గ విభేదాలతో సతమతమవుతున్న కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు
- వర్గ విభేదాలు లేవంటూనే వర్గాలు...
- గందరగోళంలో కార్యకర్తలు






## మహిళగా ఆమె గెలిచింది

- నాలుగు ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించింది...
- మహిళలు ఎందులోనూ తక్కువ కాదని నిరూపించింది..

3

# దొంగ ఓట్లతో దొడ్డి దారిన బీజేపీ అధికారంలోకి వస్తుంది

4 లో..

- దేశ వ్యాప్తంగా ఓటు చోరీ పై రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉద్యమం చేపట్టాం
- సంతకాల సేకరణ ద్వారా ప్రతి డివిజన్ నుండి ప్రజల అభిప్రాయాలు సేకరిస్తాం
- కొత్త 64 వ డివిజన్ ఇందిరా చౌక్ నుండి సంతకాల సేకరణ ప్రారంభించాం
- ఈ నెల 17 లోపల అన్ని డివిజన్లలో సంతకాల సేకరణ జరుగుతుంది
- సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



# ప్రభుత్వ ఫలాలు జర్నలిస్టులకు అందేలా కృషి చేస్తా

**-పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ప్రారభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..**



**పెద్దపల్లి జిల్లాప్రతినిధి,,(ప్రజా జ్యోతి), అక్టోబర్05:** జర్నలిస్టుల సంక్షేమం, ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని, వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కలిసి ఏర్పాటు చేసుకున్న నూతన ప్రెస్ క్లబ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతపురం కొత్తగా ఏర్పాటైన కార్యవర్గంను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విలేకరుల సంక్షేమం కోసం పాటు పడుతుందని అన్నారు. ప్రభుత్వం నుంచి జర్నలిస్ట్ లకు అందలిసిన అన్ని పథకాలను వారికి అందజేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, సీనియర్ న్యాయవాది ఉప్పు రాజు, కాంగ్రెస్ నాయకులు భూతగడ్డ సంపత్, బొద్దుపల్లి శ్రీనివాస్, అమిరిశెట్టి సతీష్, మాజీ కౌన్సిలర్ లైశెట్టి బిక్షపతి, సీనియర్ జర్నలిస్ట్ లు కొట్టె సదానందం, రాజేందర్, అంకరి ప్రకాష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, ఉపాధ్యక్షులు తిర్రి తిరుపతి గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జంగిలి రాజు యాదవ్, సహాయ కార్యదర్శులు ఆర్మూట మల్లేష్ యాదవ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అనకట్ల ప్రసాద్, కార్యవర్గ సభ్యులు తిర్రి సుధాకర్ గౌడ్, మర్రి సతీష్ రెడ్డి, కొయ్యడ తిరుపతి, మాచర్ల వంశీ క్రిష్ణ, తూర్పాటి శ్రీనివాస్, నగునూరి శ్రీనివాస్, సాబీర్ పాషా, సంకె రాజు, నాగిశెట్టి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యత ఆర్‌ఎస్‌ఎస్‌తో పెంపు

**ఆర్ఎస్ఎస్ కరీంనగర్ మండల ఏక్ ప్రభారి జక్కుల సత్యనారాయణ మూర్తి**

**వేములవాడలో ఘనంగా ఖండ పథ సంచలన్**





**వేములవాడ, అక్టోబర్ 5, (ప్రజాజ్యోతి):** ఆర్ ఎస్ ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల్లో భాగంగా వేములవాడ పట్టణంలో ఆదివారంఆర్ఎస్ఎస్ ఖండ పథ సంచలన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ పురవీధుల గుండా ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తల పథసంచలన్ లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక స్థానిక పద్మశాలి సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఆర్ ఎస్ ఎస్ కరీంనగర్ మండల ఏక్ ప్రభారి జక్కుల సత్యనారాయణ మూర్తి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ, పరిసర గ్రామాల స్వయం సేవకులు, వివిధ సంఘ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కాక వెంకటస్వామి జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి 96వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ కాకా వెంకటస్వామి గుడిసెల వెంకటస్వామిగా పేరు గడించడం జరిగిందన్నారు ,ఇల్లు లేని నిరుపేదలకు గుడిసెలు వేయించి ప్రభుత్వం చేత పక్కా ఇల్లు కట్టించినటువంటి ఘనత ఆయనకే దక్కిందన్నారు .కేంద్రంలో మంత్రిగా పనిచేసే దివంగత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి అత్యంత సన్నిహితుడుగా ఉండేవారన్నారు .పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో ఇప్పటికీ వారి కుటుంబానికి ప్రజలు పట్టం కట్టడం జరుగుతుందన్నారు ఎంపీగా వంశీ మంత్రిగా వివేక్ వెంకటస్వామి. ఎమ్మెల్యేగా వినోద్ ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, గౌస్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్దిలక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి పందిర్ల లింగం గౌడ్, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెండే శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల రాజ్ కుమార్, బండారి బాల్ రెడ్డి, నంది కిషన్, మహమ్మద్ రఫీక్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

**జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య....**



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆదివారం మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు జెడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికను అధిష్టానం నిర్ణయిస్తుందని పార్టీ నిర్దేశిక నియమాల కి లోబడి ప్రతి కార్యకర్త పనిచేయాలని క్రమశిక్షణతో పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మనం చేసే పనులతో పాటు చేయబోయే పనులను ప్రజలకు చెప్పి ఓటు అడగడానికి సంసిద్ధులు కావాలని కార్యకర్తల సమావేశంలో తోట ఆగయ్య జిల్లా అధ్యక్షులు అన్నారు. ఈ కార్యక్రమంలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను సేకరించినట్టు మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు సతీమణి చీటీ రజిత, గొల్లపెల్లి మాజీ సర్పంచ్ సరోజ పాశం దేవా రెడ్డి ,ఎల్లారెడ్డిపేట మండల సింగిల్ విండో చైర్మన్ గుండారం కృష్ణారెడ్డి సతీమణి లహరి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి నరసింహారెడ్డి సతీమణి పద్మ ,బొప్పాపూర్ మాజీ ఎంపిటీసీ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ,సతీమణి పేర్లను జెడ్పిటిసి ,టిఆర్ఎస్ టికెట్ కు పేర్లు నమోదు చేసుకున్నారు. వారి పేర్లను అధిష్టానం పరిశీలించి నిర్ణయిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వరస కృష్ణ హరి ,జిల్లా అధికార ప్రతినిధి అందె సుభాష్, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక ,ఎడ్ల సందీప్ ,కొండ రమేష్ గౌడ్ ,డాక్టర్ అంజనేయులు గౌడ్ ,చెస్ డైరెక్టర్ మల్లారెడ్డి, బండ లింగంపల్లి మాజీ సర్పంచ్ బాలరాజ్ నర్సాగౌడ్ , భూక్య శంకర్ నాయక్ ,జబ్బార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షుడిగా నక్క కొమురయ్య యాదవ్**



**వేములవాడ, అక్టోబర్ 5, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీకృష్ణ యాదవ సంఘం కార్యవర్గం ఎన్నికలు ఆదివారం చెక్కపల్లి రోడ్డులో గల యాదవ సంఘం భవనంలో జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా సంఘ అధ్యక్షుడిగా నక్క కొమురయ్య యాదవ్,ఉపాధ్యక్షులుగా బత్తుల మహేందర్ యాదవ్, ఎర్రయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శిగా వాసం మల్లేశం యాదవ్, కార్యదర్శిగా శీలం విజయ్ యాదవ్, క్యాషియర్‌గా నూనె మల్లేష్ యాదవ్, గౌరవాధ్యక్షులుగా శీలం శ్రీనివాస్ యాదవ్ నుసంఘం సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గ సభ్యులుగాగడ్డి మల్లేష్ యాదవ్, నల్లవెల్లి చంద్రశేఖర్ యాదవ్, బూర్ల రవీందర్ యాదవ్,దాడి మల్లయ్య యాదవ్, నాగుల జలంధర్ యాదవ్, మురుగు అంజయ్య యాదవ్, నక్క కొమురయ్య యాదవ్, దండ వేణి మహేష్ యాదవ్ లను నియమించారు. ముఖ్య సలహాదారులుగానలిగేటి లింగయ్య యాదవ్, అన్నవేని రవి యాదవ్,యూత్ సలహాదారులుగా నారకట్ల మహేందర్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు.కొత్తగా నియమితులైన బాడీ సభ్యులు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన యాదవ కుల బాంధవులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. యాదవ సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# మహిళగా ఆమె గెలిచింది

**- నాలుగు ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించింది...**

**- మహిళలు ఎందులోనూ తక్కువ కాదని నిరూపించింది..**

**రామడుగు,అక్టోబర్ 05( ప్రజా జ్యోతి):**ప్రభుత్వ ఉద్యోగం ఒక్కటి వస్తే చాలు అనే ఈ పోటీ ప్రపంచంలో ఆ మహిళ ఏకంగా నాలుగు ఉద్యోగాలు సాధించి మహిళలు ఎందులోనూ తక్కువ కాదని నిరూపించింది. వివరాల్లోకి వెళితే.... రామడుగు మండల కేంద్రానికి చెందిన గోనె శివరాం సతీమణి గోనె అనూష 2018 సంవత్సరంలో గ్రూప్ - 4లో ఫలితాలలో జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగం సాధించింది. అనంతరం 2019లో హైకోర్టు జూనియర్ అసిస్టెంట్ గా,అంతేకాకుండా నిశ్రమించకుండా ఉద్యోగం చేస్తూనే పోటీ పరీక్షలకు సన్నద్ధమై 2024లో సీనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం పొంది ప్రస్తుతం మంథని నీటి చాకలో విధులు నిర్వహిస్తుంది. అలాగే ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 ఫలితాలలో చేనేత జోలి శాఖలో అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్గా ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ ఒక మగాడి విజయ వెనుక ఆడది ఉన్నది అనేది ఎంత నిజమో.. నా విజయం వెనుక మాత్రం నా భర్త ఉన్నాడు అనేది అంతే నిజం అని తెలిపింది. అతని మార్గ నిర్దేశంలో పట్టుదలతో చదివి గ్రూప్ - 2 కొలువు సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మరి ఇంతటి ఘనత సాధించిన అనూష కు సహకారం అందించిన శివరాంను అభినందించాల్సిందే మరి.



# ఈ నెల 12న మోచీ కుల వధూవరుల పరిచయ వేదిక

**ఎమోచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ్లెపు ముత్యం**

**వేములవాడ, అక్టోబర్ 5, (ప్రజాజ్యోతి):**
ఈ నెల 12న ఆదివారం ఆర్మూర్ పట్టణంలో జరగబోయే వధూవరుల పరిచయ వేదికను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మోచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ్లెపు ముత్యం పిలుపునిచ్చారు. ఆదివారం వేములవాడ మోచి సంఘం భవనంలో వధూ-వరుల పరిచయ వేదిక కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కొండ్లెపు ముత్యం మాట్లాడుతూ వధూవరుల పరిచయ వేదిక మన కుల ఐక్యతకు ప్రతీక అని, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో పాల్గొని, యువతీ, యువకుల భవిష్యత్తు నిర్మాణానికి తోడ్పడాలన్నారు. మోచి సంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఒక్క మూచీలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వధువులు తక్కువగా ఉన్న ఇలాంటి సమయంలో ఈ పరిచయ వేదిక ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్య అభ్యాసం, సామాజిక పురోగతితోనే కుల అభివృద్ధి సాధ్యమని ముత్యం పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆర్థికంగా, విద్యా పరంగా ముందుకు సాగి, ప్రభుత్వ రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. విద్యతోనే ప్రతి సమస్యను పరిష్కరించుకోవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కల్పించే రిజర్వేషన్లు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మోచి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్షపతి, బాలయ్య, చిన్న బాలయ్య, గోపి,నాయకులు ముఖేష్,రాజేశం, శ్రీనివాస్, మహేష్, శ్యామ్ తో పాటు తదితరులు ఉన్నారు.



# గంజాయి అమ్మిన వ్యక్తులపై కేసు నమోదు

**ఎస్సై రాహుల్ రెడ్డి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శివారులోని ఎల్లమ్మ కమాన్ వద్ద వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా వారికి పట్టుకొని విచారించగా కారం శ్యాం కుమార్ తండ్రి లక్ష్మి నరసయ్య గ్రామం ఎల్లారెడ్డిపేట మరియు రేసు అక్షయ్ తండ్రి హరీష్ ఎల్లారెడ్డిపేట గ్రామ వాస్తవ్యులను తెలిపారు .హైదరాబాదులో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఎల్లారెడ్డిపేటలో ఎక్కువ ధరకు అమ్ముతూ సేవిస్తున్నారు తెలిపారు .వారి వద్ద 160 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని ఇద్దరు పై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ కు తరలించడం జరిగింది ఎస్ఐ రాహుల్ రెడ్డి తెలిపారు.



# ఈ నెల 9న మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతి వేడుకల్ని విజయవంతం చేయండి

**సుల్తానాబాద్ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):**
బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9 న మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతి వేడుకల్ని పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు తెలిపారు ఆదివారం సుల్తానాబాద్ లో కరపత్రాన్ని ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ బిఎస్పీని ఏర్పాటు చేసి బహుజనులను రాజకీయ చైతన్యంచేసి రాజకీయ అధికారంవైపు నడిపి ఉత్తరప్రదేశ్ లో బీఎస్పీని అధికారం లోకితెచ్చి అట్టడుగు వర్గాల మహిళ కుమారి మాయావతి ముఖ్యమంత్రిని చేసి బహుజన వర్గాలకు భూపంపిణీతోపాటు, విద్య ఉద్యోగ రంగాలలో అవకాశాలను కల్పించి అన్నిరంగలలో సామాజికన్యాయం చేసారని భారత రాజకీయ యుద్ధభూమిలో ఓట్లు మావి సీట్లుమీవా అనే నినాదంతో రాజకీయ అణచివేతగురైన బిసి అత్యంత వెనుకబడిన వర్గాలను చట్టసభలకుపంపి అధికారగౌరవాన్ని కల్పించి మనువాదుల గుండెల్లో వణుకుపుట్టించి బహుజనుల ఆత్మగౌరన్నీ చాటిచెప్పిన మహనీయుడు మాన్యశ్రీ కాన్షీరాం అని గుర్తుచేశారు . కావున బహుజనులకోసం జీవితాన్ని త్యాగం చేసి రాజకీయ పోరాటం చేసిన మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ నాయకులు,కార్యకర్తలు, బహుజనులందరు తప్పక హాజరు కావాలని కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టే రాజు ,పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య ,ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్ ,సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్ ,ఓదెల మండల అధ్యక్షుడు పల్లె ప్రశాంత్ ,సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు మాతంగి శంకర్ తదితరులు పాల్గున్నారు.



# మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జి.వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్-05:**
మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జి.వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మారు మూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు జి.వెంకట స్వామి (కాక) కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి, ప్రజలకు సేవ చేశారని, అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. జి.వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని, విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వాలలో కీలక పాత్ర పోషించి, పేదల అభ్యున్నతి కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి పని చేశారని, తెలంగాణ సమాజం పడే బాధలను అర్థం చేసుకున్నారని, ప్రజల కష్టాల నివారణకు కృషి చేశారని అన్నారు. కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎస్.సి. డెవలప్మెంట్ రవీందర్,జిల్లా క్రీడల అధికారి సురేష్ ,ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్,కలెక్టరేట్ సూపరింటెంట్ లు ప్రకాష్, కేవై ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది,జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గోపాలమిత్రులకు కనీస వేతనాన్ని అమలు చేయండి

**-ఎమ్మెల్యే విజయరమణారావుకు వినతి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), అక్టోబర్ 05:**
గ్రామాల్లో పాడిపశువుల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న గోపాలమిత్రుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పెద్దపల్లి గోపాలమిత్ర సంఘం గౌరవ అధ్యక్షుడు వునుకొండ శ్రీధర్ పటేల్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే విజయరమణారావుకి ఆదివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోపాలమిత్రులను పశుసంవర్ధకశాఖలో విలీనం చేయాలనీ, సర్వీసును రెగ్యులరైజ్ చేయాలన్నారు. కనీస వేతనాన్ని రూ.24వేలకు పెంచి, ఆర్థిక భరోసా కల్పించాలన్నారు. గోపాలమిత్రుల వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే విజయరమణారావు సానుకూలంగా స్పందించారు. సంబంధిత మంత్రితో మాట్లాడి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని గోపాలమిత్రులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపతి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మీసాల తిరుపతి, ఉపాధ్యక్షుడు మంద మల్లేష్, కోశాధికారి పంజాల సురేష్, కార్యదర్శి శ్రీపతి మహేష్, సూపర్వైజరులు ఎండి జానీ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**-ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్-కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు మాజీ సర్పంచ్ లు**

**-కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన విప్**

**కొనరావుపేట: అక్టోబర్.05(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం కొనారావుపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య కమ్యూనిటి హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పలు సూచనలను దిశా నిర్దేశం చేశారు..వారు మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిధులు ఖర్చు చేస్తోందన్నారు. కార్యకర్తలు నాయకులు చెప్పే సూచనలు సలహాలు స్వీకరిస్తూ ముందుకు పోతామన్నారు..ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు.ఈ ఎన్నికల్లో అవకాశం రానివారు ప్రస్తుతం అవకాశం వచ్చినా అభ్యర్థుల గెలుపునకు దోహదం చేయాలన్నారు.ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం, వారు దిగజారి మాట్లాడే మాటలు పట్టించుకోకుండా ముందుకు పోవలన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రజలకు చేరువలో ఉండాలన్నారు..పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు..ఎవరి గౌరవానికి భంగం వాటిల్లకుండా చూసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికమామిడిపల్లి మాజీ





సర్పంచ్ కొక్కుల నర్సయ్య-భారత, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు సంకోజి సత్తయ్య శివంగలపల్లి మాజీ సర్పంచ్ సురేష్ సుమారు 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ రెడ్డి మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ప్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ గొట్టె రుక్మిణి గోపాల్ భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లతో దొడ్డి దారిన బీజేపీ అధికారంలోకి వస్తుంది

**-దేశ వ్యాప్తంగా ఓటు చోరీ పై రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉద్యమం చేపట్టాం**

**-సంతకాల సేకరణ ద్వారా ప్రతి డివిజన్ నుండి ప్రజల అభిప్రాయాలు సేకరిస్తాం**

**-కొత్త 64 వ డివిజన్ ఇందిరా చౌక్ నుండి సంతకాల సేకరణ ప్రారంభించాం**

**-ఈ నెల 17 లోపల అన్ని డివిజన్లలో సంతకాల సేకరణ జరుగుతుంది**

**-సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, అక్టోబర్ 05, (ప్రజాజ్యోతి) :** దేశ వ్యాప్తంగా నమోదు చేసుకున్న దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం కళ్లు తెరవాలని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఇందిరా చౌక్ వద్ద కొత్త 64 వ డివిజన్ నుండి సంతకాల సేకరణ ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఓటు చోరీని అరికట్టడంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ నెల 17 తారీఖు లోపల అన్ని డివిజన్లలో డివిజన్ల అధ్యక్షులు ఇంచార్జులు సంతకాల సేకరణ చేయాలని ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్యనాయకులు పాల్గొంటారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యేంతవరకు ఇలాంటి కుట్రలను తిప్పి కొడుతామని ఓటు చాలా విలువైనదని బీజేపీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని నరేందర్ రెడ్డి అన్నారు.డివిజన్ బాధ్యుడు పెద్దిగారి తిరుపతి ఆధ్వర్యంలో 64 డివిజన్ కు సంబంధించిన పి.పద్మ,కోమలత, మనీషా,ఆరిఫ్,వెన్నెల,సోహెల్ శివాని తదితరులు పత్రాల పై సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రహ్మత్ హుస్సేన్,కొరివి అరుణ్ కుమార్,బోనాల శ్రీనివాస్,అబ్దుల్ రహేమాన్,అహ్మద్ అలీ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఎండి చాంద్,దండి రవీందర్,కుర్ర పోచయ్య,నెల్లి నరేష్,యనమల మంజుల,షబానా మహమ్మద్,ముల్కల కవిత,ఊరడి లత,హసీన,జ్యోతి రెడ్డి,వంగలవిద్యా సాగర్ ,సలీం,సుదర్శన్,నాగుల సతీష్,మాదాసు శ్రీనివాస్, బత్తిని చంద్రయ్య,మహమ్మద్ భారీ,షెహెన్న తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా సత్యనారాయణ




**సుల్తానాబాద్, అక్టోబర్ 05( ప్రజా జ్యోతి):** జాతీయ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా బొల్లి సత్యనారాయణ అవార్డు అందుకున్నారు. అక్టోబర్ 5 ఆదివారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వాగేశ్వరి డిగ్రీ,పీజీ కళాశాలలో నిర్వహించిన గురుస్ స్టూడెం ట్స్, పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాకారులను తయారు చేస్తూ విశిష్ట సేవలు అందించిన సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడుబొల్లి సత్యనారాయణ నుగురుస్ స్టూడెంట్స్, పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇండియా చైర్మన్,జాతీయ అధ్యక్షుడు గంగారపు మల్లేశం తో పాటు సంస్థ ప్రతినిధులు, ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందించి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గురుస్ సంస్థ ప్రతినిధులకు బొల్లి సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు



**చొప్పదండి, అక్టోబర్ 5 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం వరసగా రెండు సాధారణ ప్రసవాలు జరిపినట్లు వైద్యాధికారి డాక్టర్ అరుణ తెలిపారు. సుజాత, సంగీత పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యాధికారి, స్టాఫ్ ఇద్దరికీ సాధారణ ప్రసవాలు జరుపగా సుజాతకి కూతురు ,సంగీత కి కుమారుడు జన్మించారు. తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యాధికారి తెలిపారు. నెలలు నిండిన గర్భిణులను ఎప్పటికప్పుడు అవసరమైన వైద్య పరీక్షలు చేసి సాధారణ ప్రసవం జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ,వైద్య సిబ్బంది ప్రసవం జరిగేంత వరకు వెంట ఉంటున్నారని చెప్పారు. ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని, ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజల సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి అరుణ కోరారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 05:** కలెక్టరేట్లో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి పేదవాడి గుండెల్లో నిలిచిన (కాక) వెంకటస్వామి

**ప్రతి ఒక్కరూ (కాక) వెంకటస్వామిని ఆదర్శంగా తీసుకోవాలి**

**అంబేడ్కర్ సంఘం నాయకులు న్యాతరి శ్రీనివాస్.**



**సుల్తానాబాద్, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ దిగ్గజం, సుదీర్ఘ అనుభవం కలిగిన తెలంగాణ,పోరాట యోధుడు, ఢిల్లీలో తెలంగాణ వాదనలు వినిపించి ఏఐసీసీ పెద్దలను ఒప్పించి మెప్పించిన మేధాశక్తి కలిగిన గొప్ప నేత స్వర్గీయ ( కా కా)వెంకటస్వామిని అంబేద్కర్ సంఘం నేత న్యాతరి శ్రీనివాస్ కొనియాడారు. ఆదివారం (కాకా) గడ్డం వెంకటస్వామి,96వ జయంతోత్సవ కార్యక్రమం మున్సిపల్ లోని వెంకటస్వామి విగ్రహం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించగా, హాజరైన అంబేద్కర్ సంఘం సీనియర్ నేత న్యాతరి శ్రీనివాస్ వెంకట్ స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో తనదైన శైలిలో పార్టీని నడిపించి ఏడుసార్లు పార్లమెంట్ సభ్యునిగా రెండుసార్లు కేంద్రమంత్రిగా పనిచేసే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేశారని కొనియాడారు. కార్మిక మంత్రిగా వెంకటస్వామి కార్మికుల పక్షాన పోరాడి వారికి అండగా నిలిచి కార్మిక నేతగా గుర్తింపు తెచ్చుకున్నాడని, దేశవ్యాప్తంగా కార్మిక నాయకుడు అంటే కాక వెంకటస్వామి అన్న పేరు ఉందని కొనియాడారు. కాకా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని న్యాతరి శ్రీనివాస్ సూచించారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 5( ప్రజా జ్యోతి):** ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.



## జిల్లా గౌడ సంక్షేమ సంఘ మీడియా ఇంచార్జ్ గా సుద్దాల శ్రీనివాస్ గౌడ్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 5 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన సుద్దాల శ్రీనివాస్ గౌడ్ ని రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం జిల్లా మీడియా ఇంచార్జ్ గా రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ గౌడ్ కార్యాలయం లో ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిదుగు గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గౌడ సామాజిక వర్గానికి ఐక్యత కోసం, గౌడ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నందుకు గుర్తించి ఇట్టి నియామకాన్ని చేపట్టడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ చీదుగు గోవర్ధన్ గౌడ్ అన్నారు. రానున్న కాలంలో గౌడ్ ల సంక్షేమం కోసం మరియు భవన నిర్మాణం, సంఘ బలోపేతంకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధానకార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్ జిల్లా కోశాధికారి మషణం తిరుపతి గౌడ్ గంట కార్తీక్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్ వంగ మల్లేశం గౌడ్ తీగల రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# దళిత వాడ అభివృద్ధికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ.**

**పలు సమస్యలపై వినతి పత్రం అందించిన సుభాష్ నగర్ ఎస్సీ కాలనీ వాసులు**



**సుల్తానాబాద్, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మున్సిపల్ ఆరవ వార్డు సుభాష్ నగర్ ఎస్సీ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే విజయ రమణారావు నివాసంలో సుభాష్ నగర్ ఎస్సీ కాలనీ నాయకులు పలు సమస్యలపై ఎమ్మెల్యే విజయరమణారావుకు వినతి పత్రం అందించారు. గత కొన్ని సంవత్సరాలుగా సుభాష్ నగర్ ఎస్సీ కాలనీ లో నివాసం ఉంటున్న ప్రజలకు పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడంతో దానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు వెచ్చించి సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీ ల నిర్మాణం చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువ శాతం ఎస్సీలకు కేటాయించాలని, అంబేద్కర్ విగ్రహ స్థానంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే విజయరమణారావుకు, అంబేద్కర్ సంఘం సీనియర్ నేత న్యాతరి ప్రభాకర్, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, మాజీ వార్డు సభ్యులు ఆరేపల్లి ఇలా రావు, న్యాతరి శ్రీనివాస్, మహంకాళి శంకరయ్య, న్యాతరి జయరాజు, చిలుముల లక్ష్మణ్, న్యాతరి కాశీ చరణ్, ఆరేపల్లి కొమురయ్య, న్యాతరి స్వామి, కల్వల రాజు, కల్లేపల్లి దేవేందర్, న్యాథరి రమేష్, మామిడిపల్లి సంబయ్య, తదితరులు వినతి పత్రం అందజేశారు.

## నామినేటెడ్ పదవి ఇప్పించాలని ఎమ్మెల్యే విజయరమణారావుకు వినతి పత్రం అందజేసిన. న్యాతరి శ్యామ్ సుందర్



**సుల్తానాబాద్, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి):** గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కి సేవ చేస్తున్న తనకు ప్రభుత్వం ఇస్తున్న నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించి, నామినేటెడ్ పదవి ఇప్పించాలని కాంగ్రెస్ పార్టీఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్ ఆదివారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు వినతిపత్రం అందజేశారు. విద్యార్థి దశ ఎన్ ఎస్ యు ఐ లో అంచలంచలుగా పనిచేస్తూ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పనిచేస్తున్న తనకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని న్యాతరి శ్యాంసుందర్ ఎమ్మెల్యే విజయ రమణారావును వేడుకున్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధితో పనిచేశానని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి ఆందోళన కార్యక్రమాలలో భాగస్వామ్యమై పనిచేశానని, శ్యాంసుందర్ ఎమ్మెల్యేకు తెలిపారు. మొన్న జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసినట్లు వినతిపత్రంలోపేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా, సుశిక్షితుడైన కార్యకర్తగా, నాయకునిగా పనిచేస్తున్న తనను గుర్తించి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రాష్ట్రస్థాయి నామినేటెడ్ డైరెక్టర్ పదవిని ఇప్పించాలని ఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,న్యాతరి శ్యామ్ సుందర్ కోరారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపిన వ్యక్తి కాక

**-ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**



**సుల్తానాబాద్ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ముద్దు బిడ్డ మాజీ కేంద్ర మంత్రి వర్యులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి(కాకా) 96 వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని కాకా గారి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పేదల అభ్యున్నతి కోసం పాటుపడినమహనీయుడు కాకా ఆయన సేవలను గుర్తించి రాష్ట్రప్రభుత్వం కాక జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. కార్మిక ఉద్యమాలలో ఆయన ప్రత్యక్షంగా పోరాటంచేశాడని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల్లోవెలుగులు నింపిన వ్యక్తి కాక అని కొనియాడారు. హైదరాబాదులోని వందలాది బస్తీలతో గడ్డం వెంకటస్వామిజీవితం పెనవేసుకుందని పేద ప్రజల ఇండ్ల కోసం స్థలసౌకర్యం కల్పించిన మహనీయుడని ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు, దేశంలోనే అత్యున్నతస్థానంలో సేవలు అందించిన వెంకటస్వామిని స్ఫూర్తిగాతీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు మున్సిపల్ కమిషనర్ రమేష్ శ్రీగిరి శ్రీనివాస్ వేగోలం అబ్బయ్య గౌడ్ పన్నాల రాములు సజ్జత్ అమీర్ శెట్టి తిరుపతి ముస్త్యాల రవి కోడి కనకయ్య కల్లేపెల్లి జానీ అరెపెల్లి రాహుల్ పల్లె సురేష్. టీ కే ప్రభాకర్ మెంగని శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ , నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కండ్లపెల్లి చెరువు కట్టను పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన గంగపుత్రులు -మా జీవన ఆధారం ఈ చేరువే మమ్ములను మా కుటుంబాలను ఆదుకోండి అని వినతి పత్రం సమర్పణ.**



**జగిత్యాల టౌన్, అక్టోబర్05,ప్రజాజ్యోతి:** జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన జగిత్యాల పట్టణ వాణి నగర్,బీట్ బజార్,పురాణిపేట గంగపుత్ర సభ్యులు. జగిత్యాల కండ్లపల్లి పెద్ద చెరువు ఉప్పరీ పెట్ శివారు లో గల చెరువు కట్ట వర్షాల కారణంగా వరద ప్రవాహం పెరిగి కట్ట పగుళ్లు ఏర్పడి తెగిపోయే ప్రమాదం ఉంది అని ఆ కట్టను మరమ్మతులు చేసి బాగు చేయాలని గంగపుత్రులు వినతిపత్రాన్నిఅందజేయగా,తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ స్వయంగా వెళ్ళి పెద్ద చెరువు కట్టను పరిశీలించి, క్వాలిటీ కంట్రోల్,కన్స్ట్రక్షన్ ఎస్ఈ లు బుచ్చిరెడ్డి, జగదీశ్వర్ లతో ఫోన్ లో మాట్లాడి కట్ట పరిశీలించాలని, సమస్యను త్వరగా పరిష్కరించాలని, త్వరిత గతిన మరమ్మత్తు పనులు చేపట్టాలని ఫోన్ లో వారితో మాట్లాడారు.ఈ సందర్భంలో చెరువు కట్ట శివారు రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వెంట మాజీ కౌన్సిలర్ లు,గంగపుత్ర సంఘ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం గురువే జగత్తుకు దీప్తి!

**గురువు అనేది శబ్దాత్మకంగా "గు" (అంధకారము) ం "రు" (తొలగించేవాడు) అనే అర్థంతో కూడినది.**

**విద్య ఒక వృత్తి కాదు, అది యజ్ఞం. గురువు ఆ యజ్ఞంలో యజమానుడు.ప్రొఫెసర్ డా. గంపకుమార్అధ్యక్షులు, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్రంట్రెజరర్, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్రంఐపిజిఎ ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత.**



**జగిత్యాల, అక్టోబర్ 05, ప్రజాజ్యోతి:** ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి ఏడాది అక్టోబర్ 5న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఆధ్యాత్మిక విలువల దినం ఇది కేవలం విద్యా బోధనకు సంబంధించిన రోజు కాదు మానవ చైతన్యాన్ని మేల్కొలిపే మహాగురువుల పట్ల సార్వత్రిక కృతజ్ఞతా సమర్పణ సనాతన ధర్మంలో గురువు స్థానాన్ని బృహత్ సృష్టి క్రమంలో అత్యున్నతంగా ప్రతిష్ఠించారు వేదములు ఉపనిషత్తులు, స్మృతులు, ధర్మశాస్త్రాలు గురువును దేవుని స్థాయికి ప్రతిష్ఠిస్తూ "గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణుః గురుర్ దేవో మహేశ్వరః, గురుః సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః" అని స్మరించమంటాయి ఈ ఒక మంత్రం గురువు స్థానం ఎటువంటి దివ్యమైనదో, విశ్వ సృష్టి చక్రంలో ఆయన పాత్ర ఎంత పావనమైందో మనకు తెలియజేస్తుంది.సనాతన ధర్మంలోని గురుశిష్య పరంపర ప్రపంచ విద్యా చరిత్రలో అత్యంత ప్రాచీనమైనదిగా నిలిచింది తండ్రి తర్వాత మనసు మలచే శక్తి ఉన్నది గురువుకే ఆయన జ్ఞానాన్ని మాత్రమే కాదు, జీవన మార్గదర్శకత్వాన్ని కూడా ప్రసాదిస్తాడు. గురువు అనేది శబ్దాత్మకంగా "గు" (అంధకారము) ం "రు" (తొలగించేవాడు) అనే అర్థంతో కూడినది. అంటే అజ్ఞాన అంధకారాన్ని తొలగించి జ్ఞాన దీప్తిని వెలిగించేవాడు గురువు. ఈ దృష్టికోణంలో చూడగలిగితే ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం కేవలం విద్యా వ్యవస్థలో బోధనా సిబ్బంది కోసం మాత్రమే కాకుండా, సమాజానికి దారి చూపిన ప్రతి మానవ విలువ గురువుకు అంకితం చేయదగిన రోజు.వేదాలు, స్మృతులు, పురాణాలు గురువు గొప్పతనాన్నినిరంతరంస్ఫురింపజేశాయి. మహాభారతంలో ద్రోణాచార్యుడు, ఉపమానంగా వశిష్ఠ మహర్షి, వామదేవుడు, శుకాచార్యుడు, సాందీపనిగురు వంటి గురువులు తమ శిష్యులను మాత్రమే కాదు, సమాజాన్ని శాశ్వతంగా ప్రభావితం చేశారు. శ్రీకృష్ణుడే తన జీవితంలో గురువుగా సాందీపనిని ఆరాధించాడుబీ ఆ గురుభక్తి వలననే ఆయన జీవన మార్గదర్శకుడిగా ప్రపంచానికి "గీతా" రూపంలో శాశ్వత జ్ఞానాన్ని ఇచ్చాడు.సనాతన ధర్మశాస్త్రాలు చెప్పినట్లుగా, గురువును మానవ రూపంలో దివ్యచైతన్య స్వరూపుడిగా చూడాలి. శిష్యుడు గురువు మాటను శ్రద్ధగా వినడం, సేవగా ఆచరించడం, విశ్వాసంగా పాటించడం ద్వారా పరమజ్ఞానాన్ని అందుకుంటాడు. తైత్తిరీయ ఉపనిషత్తు లో "మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ" అని స్పష్టంగా పేర్కొనడం ద్వారా గురువు దివ్యత్వం తల్లి తండ్రులతో సమానమని ధర్మంప్రతిపాదించింది. గురువు లేకుండా దేవుని జ్ఞానం కూడా పొందలేమని "గురు కృపా హి కేవలం" అనే వాక్యం తెలియజేస్తుంది.ఆధునిక ప్రపంచంలో కూడా సనాతన గురుప్రతిపత్తి మారలేదు. నేడు ఉపాధ్యాయులు పుస్తక జ్ఞానం బోధించేవారిగా కాకుండా, విలువలను నాటే మనోవైద్యులుగా ఉండాలి. సనాతన ధర్మం చెప్పిన గురువు లక్షణాలు ఇవి ఆత్మనిగ్రహం, శాంతి, దయ, సమభావం, జ్ఞానశక్తి, సహనశక్తి, మరియు త్యాగభావం. ఇవే లక్షణాలు ఉన్న ఉపాధ్యాయుడు విద్యార్థులలో నిత్యజ్యోతి వెలిగించగలడు.ఉపనిషత్తుల ప్రకారం "అచార్య వాన్పురు.షో వేద" అంటే, గురువు వాక్కే వేదమని పేర్కొన్నారు. అంటే గురువు సద్వాక్యాలు శిష్యుని జీవితాన్ని శాశ్వత మార్గంలో నడిపిస్తాయి. గురువు మాట, చూపు, సన్నిధి ఇవన్నీ శిష్యుని చిత్తాన్ని శుద్ధి చేస్తాయి. గురువు అంటే కేవలం బోధకుడు కాదు ఆయన ఒక దివ్య శక్తి సనాతన ధర్మంలో బ్రహ్మవిద్యను పొందడానికి గురు సన్నిధి తప్ప మరే మార్గమూ లేదు.ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం మనకు ఈ సత్యాన్ని గుర్తు చేస్తుంది విద్య ఒక వృత్తి కాదు, అది యజ్ఞం. గురువు ఆ యజ్ఞంలో యజమానుడు. అతను తన జ్ఞానాన్ని సమాజ హితం కోసం త్యాగంగా అర్పిస్తాడు. పాశ్చాత్య ప్రపంచం నేడు గురు–శిష్య సంబంధాన్ని విద్యారూపకంగా చూస్తే, మన భారతీయ సంప్రదాయంలో అది ఆధ్యాత్మిక బంధముగా ఉంది. గౌతమ బుద్ధుడు తన శిష్యులకు ఇచ్చిన మార్గదర్శనం, శ్రీరామానుజాచార్యుడు శిష్యుల కోసం తన జ్ఞాన ద్వారం తెరిచిన త్యాగం, శ్రీ శంకరాచార్యుడి అనుగ్రహం ఇవన్నీ గురువు ధర్మాన్ని ప్రతిబింబించే సాక్ష్యాలు.గురువు మనసు విశ్వజ్ఞానానికి వేదిక. గురువు చూపే దారి విద్యార్థి జీవితాన్ని కేవలం ఉద్యోగానికి కాకుండా, ఆత్మశాంతి, ధర్మం, కర్తవ్యబోధతో నింపుతుంది. ఆధునిక విద్యలో యంత్రాలు జ్ఞానాన్ని నేర్పవచ్చు కానీ జ్ఞానానికి జీవం నింపేది గురువే. అదే సనాతన ధర్మం మనకు నేర్పిన పరమ సూత్రం.ఈ ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతి విద్యార్థి, ప్రతి పౌరుడు తన గురువుకి వందనం చేయాలి. గురువు మన జీవితాన్ని మాత్రమే కాదు, మన భవిష్యత్తును కూడా సృష్టిస్తాడు. గురువు మార్గదర్శనం లేకపోతే జ్ఞానం అంధకారంగా మారుతుంది.సనాతన ధర్మంలో గురువు స్మరణ అంటే మనలోని అహంకారాన్ని వదిలి జ్ఞాన మార్గంలో వినమ్రతతో నడవడం. ఈ వినమ్రతే విద్యార్థి నిజమైన అర్హత. "శ్రద్ధావాన్ లభతే జ్ఞానం" అని శ్రీమద్భగవద్గీత చెప్పినట్లు, శ్రద్ధా ఉన్నవాడే జ్ఞానాన్ని పొందగలడుబీ ఆ శ్రద్ధా గురువుపై ఉన్న విశ్వాసం ద్వారా వస్తుంది.అందుకే మన భారతీయ సంస్కృతిలో గురు పూజ కేవలం ఒక ఆచారం కాదు, అది జీవన ధ్యేయం. గురువు కృప వలననే జీవితం ధర్మమార్గంలో నడుస్తుంది. ఈరోజుమనంప్రతిఉపాధ్యాయుడికి నమస్కరించాలి, ఎందుకంటే ఆయన సమాజాన్ని శాసించే శక్తి కాదు, సమాజాన్ని సంస్కరించే శక్తి.ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సనాతన ధర్మం మనకు చెప్పే ఈ ఆత్మస్ఫూర్తిని మనసారా ఆచరించుకుందాం."గురువు అనేది పుస్తకం కాదు, గురువు ఒక జీవ మంత్రం.""గురువు చూపే వెలుగు చీకటి యుగాలను దాటి సత్యయుగాన్ని మళ్ళీ తెస్తుంది."గురువు పాదసేవా ధర్మం మానవజాతి యొక్క శాశ్వత కర్తవ్యం. ఎందుకంటే గురువు లేకపోతే విద్య లేదు, విద్య లేకపోతే జ్ఞానం లేదు, జ్ఞానం లేకపోతే మానవత్వం ఉండదు. గురువు స్మరణే జీవన యజ్ఞం ఉపాధ్యాయుడే ఆ యజ్ఞకర్త!

# అంబరాన్ని అంటిన సంబరాలు

**ం జగిత్యాల శారద విద్యా నిలయం 2012-2013 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.**



**జగిత్యాల టౌన్, అక్టోబర్ 5,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం లోని స్థానిక నాయీ బ్రాహ్మణ సంఘంలో శారద విద్యా నిలయం 2012- 2013 పదవతరగతి పూర్వ విద్యార్థులు అందరూ చిన్న తనంలో వారికి విద్యా బుద్ధులు నేర్పించిన గురువులకు నమస్కారాలు చేసి,వారు చెప్పిన జీవిత విషయాలు విని,విద్యార్థులందరూ గురువులను శాలువాలతో సన్మానించారు.విద్యార్థులు అందరూ పాత విషయాలు గుర్తుచేసుకుంటూ ఆట పాటలతో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలోఆచార్యులుగాలిపెల్లిఈశ్వర్కుమార్,రాంమోహన్,ఆంజనేయులు,వెంకటేశ్వర్ల,విజయకుమార్, పూర్వ విద్యార్థులు సాయి,శ్రవణ్, వివేక్ గీత,గౌతమి శరత్ నవ్య సతీష్ లు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వారి ఆధ్వర్యంలో విజయ దశమి ఉత్సవాలు



**జగిత్యాల టౌన్,అక్టోబర్ 5,ప్రజా జ్యోతి:**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు అందులో భాగంగా గణేష్ నగర్, భవాని నగర్, గోవింద్ పల్లి, కాలనీ లోని హిందు బంధువులు అందరు కలిసి గోవింద్ పల్లి బస్తీగా పరిగణించడం జరుగుతుందని అందులో భాగంగా 2025 అక్టోబర్05 ఆదివారం రోజున గోవిందపల్లి బస్తీలోని ఎల్జీ గార్డెన్ కళ్యాణ మండపంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోయిన్ పల్లి శ్రీదర్ రావు,ప్రధాన వక్త గా సాయి మధుకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానవక్త సాయి మధుకర్ మాట్లాడుతూ హిందుత్వ రక్షణ, వ్యక్తి నిర్మాణం,ఆర్ఎస్ఎస్ యొక్క ద్యేయమని, ఐదు అంశాలను లక్ష్యంగా తీసుకొని , ప్రధాన వక్త ప్రసంగించారు.1) కుటుంబాలు కలిసి ఉండాలని,2) పర్యావరణ పరిరక్షణ, 3) పౌరుల విధులు గుర్తు చేయడం, 4) సార్వజనీన పండుగలు నిర్వహించడం, 5) దేశ సమగ్రత కాపాడుకోవడం పురస్కరించుకొని ప్రధాన వ్యక్త చక్కగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎల్జి గార్డెన్ అధినేత కొక్కుల రమేష్, తవుటు రామచంద్రం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పౌరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో ఆలరించిన భవాని మాలదారులు



**ముస్తాబాద్ అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** మార్కెట్ శివాలయం వద్ద భవాని మాత శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించారు దుర్గామాతను ఆలయ అర్చకులు హరీష్ పంతులు కమిటీ సభ్యులు భవాని మాలదారులు ట్రాక్టర్ పై ఆలరించిన అమ్మవారిని ఊరేగింపుతో భక్తులు ఊరేగింపులు నిర్వహించారు భవాని మాలదారులు అమ్మవారిని డీజే పాటలతో కోలాటాలు ఆడుతూ నృత్యాలు చేస్తూ అమ్మవారి శోభాయాత్ర కు శోభను తెచ్చారు అమ్మవారి డీజే పాటలకు నృత్యాలు దాండియా కోలాటాలు ఆడడం దారి పొడవునా చూపరులను ఆకర్షించింది అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు సాయంత్రం నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో భవాని మాలదారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రజాజ్యోతి కథనానికి స్పందన

**- అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ డ్రైవర్, ఓనర్ లపై కేసు నమోదు**


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
05 Oct 2025 - Page 10

కరీంనగర్ KARIMNAGAR 10 ఆదిలాబాద్

## కోరుట్లలో కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

- రెచ్చిపోతున్న ఇసుక మాఫియా... పదుల సంఖ్యలో లారీల్లో ఇసుక రవాణా
- రెవెన్యూ సిబ్బందిపై ఇసుక మాఫియా దాడి యత్నం
- నిద్ర మత్తులో కోరుట్ల మండల రెవెన్యూ అధికారులు
- మామూళ్ల మత్తులో కోరుట్ల రెవెన్యూ కార్యాలయం.!!
- ఇప్పటివరకు స్పందించని కోరుట్ల తహసిల్దార్.?
- అధికారులు చోద్యం చూడడానికి కారణాలేంటి.!

ఇసుకాసురులు

కోరుట్ల,అక్టోబర్ 04 ప్రజాజ్యోతి
రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటున్నా అక్రమ ఇసుక రవాణా ఆగడం లేదు. కోరుట్ల పట్టణ, మండల గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతుంది. ఇసుక వ్యాపారులు పదుల సంఖ్యలో లారీల్లో అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు.ఇందులో రెవెన్యూ అధికారుల పాత్ర కూడా ఉందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా మంగళవారం రాత్రి కోరుట్ల మండలంలోని నాగులపేట నుండి లారీల ద్వారా నిజామాబాద్ కు ఇసుకను తరలిస్తుండగా, సమాచారం అందుకున్న కోరుట్ల రెవెన్యూ సిబ్బంది కోరుట్ల శివారులో ఇసుక లారీని ఆపారు. సమాచారం అందుకున్న ఇసుక వ్యాపారులు అక్కడికి చేరుకుని రెవెన్యూ సిబ్బందిపై నానా హంగామా చేశారు. మా దగ్గర నెలవారీ మామూళ్లు తీసుకుంటూ మా వాహనాలనే ఆపుతారా అంటూ రెచ్చిపోయారు. అంతటితో ఆగకుండా రెవెన్యూ సిబ్బందిపై దాడి చేసి వారి సెల్ ఫోన్లను లాక్కున్నారు. అక్కడినుండి తప్పించుకున్న రెవెన్యూ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వగా ఇసుకను తరలిస్తున్న లారీని పోలీసులు కోరుట్ల బస్ డిపోకు తరలించారు. ఈ సంఘటన జరిగి 03 రోజులు గడుస్తున్నా రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం కొసమెరుపు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

– అధికారులు చోద్యం చూడడానికి కారణాలేంటి.!

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలను రెవెన్యూ ఆర్ఐ ఆపగా నెలవారి మామూలు తీసుకుంటూ మా లారీలనే ఆపుతారా అంటూ బహిరంగంగా అనడంతో చర్చనీయంగా మారింది. బయట వ్యక్తులను ఏర్పాటు చేసుకుని మామూలు వసూలు చేసే అధికారులే మా లారీలను ఆపుతారా అంటూ ఇసుక మాఫియా దారులు బహిరంగంగానే మాట్లాడారు. ఈ విషయమై ఇప్పటివరకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కాకపోవడం కొస మెరుపుగా కనిపిస్తుంది. అధికారులకు అన్ని తెలిసే జరుగుతుండంతోనే చోద్యం చూస్తున్నారని పలువురు విద్యావంతులు ఎద్దేవ చేస్తున్నారు.

– కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ కలెక్టర్ ఆదేశాలను బేకతర్ చేసే విధంగా కోరుట్ల మండలంలో పదుల సంఖ్యలో లారీలలో ఇసుక తరలించడంతో కలెక్టర్ ఆదేశాలు బేకతార్ చేసినట్లుగానే కనిపిస్తుంది. ఓ పక్క ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక దొరకడం లేదని లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ కోరుట్ల మండలం నుండి ఇసుక లారీలు నిజామాబాద్ వైపు తరలించడం అధికారుల అసమర్థతకు నిదర్శనంగా కనిపిస్తుంది. అధికారుల పని తీరుపై అలాగే ఇసుక మాఫియా పై ఎలాంటి చర్యలు తీసుకుంటూరో వేచి చూడాల్సిందే.

**కోరుట్ల,అక్టోబర్ 05 ప్రజాజ్యోతి :**
అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలను ఆపిన కోరుట్ల ఆర్ఐ ఎన్నమనేని రాజేందర్ రావు పై ఇసుక వ్యాపారులు దాడి చేశారని, అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ చెప్పిన మాటలను బేకతార్ చేశారని ప్రజాజ్యోతి దినపత్రికలో కథనం ప్రచురితం కాగా, ఆదివారం ఆర్ఐ రాజేందర్ రావు స్థానిక పోలీస్ స్టేషన్లో సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేశారు. దీంతో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న లారీ డ్రైవర్, ఓనర్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. అయితే ఇది ఇలా ఉండగా.. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తులు మా వద్ద నుండి అధికారులు డబ్బులు తీసుకున్నారని బహిరంగంగానే మాట్లాడిన మాటలతో అధికారులు లంచం తీసుకుంటున్నారా అనే విధంగా ప్రజల్లో కలిగిన సందేహానికి అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## ఘనంగా శ్రీ సూర్య దేవాలయములో పల్లకి సేవ

**జగిత్యాల టౌన్,అక్టోబర్ 05, ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణంలోని స్థానిక చింతకుంట చెరువు సమీపంలో కొలువై



ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సూర్య భగవానుని విశిష్టతను ఆలయ అర్చకులు వివరిస్తూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఫౌండర్,ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, మల్లారెడ్డి, ఎల్ల మెల్లి సత్యనారాయణ, మార మహేష్, యశ్వంత్, చెన్నూరి శ్రీధర్, సత్యనారయణ, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి ఎలక్ట్రీషన్ మృతి

**మ్యడంపల్లి గ్రామంలో ఘటన**

**మల్యాల,అక్టోబర్ 5, ప్రజా జ్యోతి:** వ్యవసాయ బావి మోటర్ రిపేర్ చేయడానికి వెళ్లిన ఎలక్ట్రిషన్ ప్రమాదవశాత్తు



బావిలో పడి మృతి చెందిన ఘటన మల్యాల మండలం మ్యడంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మ్యడంపల్లి గ్రామానికి చెందిన మిర్యాల అవంతి తమ వ్యవసాయ మోటారు పనిచేయకపోవడంతో అదే గ్రామానికి చెందిన ఎలక్ట్రిషన్ శ్రీపాల్ రెడ్డికి ఫోన్ చేసి రిపేర్ చేయాలని కోరింది. వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి మోటర్ రిపేర్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి ఎలక్ట్రిషన్ ముదుగంటి శ్రీపాల్ రెడ్డి(47) మరణించాడు. ఇట్టి విషయంపై మృతుని భార్య ముదుగంటి మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## జగిత్యాల పట్టణంలో ని ముదిరాజ్ కుల సంఘ నూతన కార్యవర్గం ఎంపిక

**జగిత్యాల టౌన్, అక్టోబర్ 5,(ప్రజాజ్యోతి ):**
జగిత్యాల పట్టణంలోని ముదిరాజ్ కుల సంఘ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసుకున్నారు. అధ్యక్షులు గా దగ్గు గంగయ్య, ఉపాధ్యక్షులు, దండ వేణి రాజయ్య, ప్రధాన కార్యదర్శి, రాయిల్ల మల్లికార్జున , క్యాషియర్ గండి రాజయ్య, సంయుక్త కార్యదర్శి, తెలు కాంతన్న, ముఖ్య సలహాదారుగా ఎర్రవేణి ఆశలు,డైరెక్టర్లుగా స్వామి,రాజేష్,శంకర్ నియమితులు అయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కుల సంఘ అభివృద్ధి కి పాటుపడతామని ఎటువంటి భేదాభిప్రాయాలు



లేకుండా మెలుగుతామని ప్రతిజ్ఞ చేశారు.

## కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం

**జగిత్యాల టౌన్,అక్టోబర్,5:(ప్రజాజ్యోతి ):**
తల్లితండ్రులను నిరాదారిస్తున్న కొడుకులకూ, కోడళ్లకూ తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అస్సోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఆదివారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లాలోని జగిత్యాల, సారంగపూర్, ధర్మపురి, గొల్ల పల్లి మండలాలకు చెందిన కొడుకులు, కోడళ్ళను వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి తల్లిదండ్రులను పోషించకుండా నిరా దరిస్తే రెవిన్యూ డివిజనల్ అధికారి వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ ఆరు నెలలకు పైగా జైలుశిక్ష వేస్తారని తల్లిదండ్రుల ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వాటిని తిరిగి



ఆ తల్లిదండ్రుల పేరిట మార్చే అధికారం కలెక్టర్ కు ఉందని హరి అశోక్ కుమార్ హెచ్చరించడంతో కొడుకు లు కోడళ్లు ఇకపై ఇటువట్టి పొరపాటు చెయ్యమని ఒప్పంద పత్రాలు వ్రాసిచ్చి తల్లి తండ్రులను వెంట తీసుకెళ్లారు.

## మొక్కజొన్న రైతు అతలాకుతలం

**- వ్యాపారులు,దళారుల ఇష్ట రాజ్యం- మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల ప్రారంభిస్తే రైతుకు లాభసాటి**

**- శ్రమించి పండించిన పంటకి రూ.500 నష్టం**



**మల్లాపూర్ అక్టోబర్05, ప్రజాజ్యోతి:**
చెమటోడ్చి పండించిన మొక్కజొన్న పంటని అమ్ముకోవడానికి రైతన్న అతలాకుతలం అవుతున్నాడు. వర్షాకాలం కావడంతో ఓ పక్క వర్షాలు మరోపక్క మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతన్న లబోధిబో అంటున్నాడు. చేతికందిన పంటకి దళారులు నిర్ణయించిన ధరకు అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడడంతో రైతన్నకు వచ్చే లాభాని కన్నా నష్టమే ఎక్కువ కనిపిస్తోంది. పది రోజుల క్రితం మొక్కజొన్న క్వింటాల్ కి రూ. 2400 పలికిందని, దళారులు రూ.1900 ఇస్తామని అనడంతో రైతన్నకి ఒక క్వింటాలికి రూ.500 నష్టం వాటిల్లుతోందని వాపోతున్నారు.మార్క్‌ఫెడ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం వల్లే వ్యాపారులు,దళారులు కలిసి ధరలు తగ్గిస్తున్నారని రైతుల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే తీరు కొనసాగితే మండలంలో మొక్కజొన్న రైతన్నకి భారీగా నష్టపోయే ముప్పు ఉంది. ప్రస్తుత సీజన్లో అధిక వర్షాలతో కష్టాల్లో ఉన్న రైతులకు ఈ పరిణామం మరింత ఆందోళనకు గురిచేస్తుంది.చిన్న సన్న కారు రైతులకి పండించిన పంటకి మద్దతు ధర లభిస్తుందో లేధో అని కన్నీరు పెడుతున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులకు లాభసాటిగా ఉంటుందని రైతులు కోరుకుంటున్నారు..

### మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి

**భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు కళ్లెం మహిపాల్ రెడ్డి**
పండించిన పంటకి మద్దతు ధర లభించాలంటే మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. మార్కెట్‌లో దళారులు ధరలు తగ్గించడంతో పాటు తేమ పేరుతో ధర తగ్గింపు, తూకంలో హెచ్చు తగ్గులు వంటి అవకతవకలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు లేకపోవడంతో మార్క్‌ఫెడ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తెరిపించే పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వం స్పందించి రైతన్నకు లాభసాటిగా మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలని ఏర్పాటు చేయాలి.



# బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మారం అక్టోబర్5 (ప్రజా జ్యోతి న్యూస్):**
మండలంలోని బొట్లవనపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఆకారి అనిల్ అనారోగ్యంతో కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి హాస్పిటల్లో అనిల్ ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆయన వెంట రెడపాక శ్రీనివాస్,ఆకారి సత్యం,ఆకారి అంజయ్య ఉన్నారు.

# ఘనంగా లద్నాపూర్ పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట

**రామగిరి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :**
మండలంలోని లద్నాపూర్ గ్రామం ఓసీపీ%-%2 క్యారీ పక్కన సింగరేణి సంస్థ సహకారంతో నిర్మించిన కొత్త పోచమ్మ తల్లి గుడి పునఃప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచే గ్రామం అంతా ఉత్సవ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు మోసుకుని డప్పుల శబ్దాలతో గ్రామ ప్రజలు గుడికి చేరుకున్నారు. పూజారులు మంత్రోచ్ఛారణల నడుమ విగ్రహానికి మహా పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని పూలతో, కొబ్బరికాయలతో, నైవేద్యాలతో తల్లి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గ్రామ పంబాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, సింగరేణి అధికారులు కూడా పాల్గొని స్థానికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.



పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ని నియమిస్తూ నియామక పత్రాలు అందజేసిన చేసిన జిల్లా గౌడ సంక్షేమ సంఘం గౌరవ  చీదుగు గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్ జిల్లా కోశాధికారి మషణం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో వివిధ మండల అధ్యక్షులను మరియు జిల్లా కమిటీ  నియమించారు.

1. ఎల్లారెడ్డిపేట మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గా
2. గంట కార్తీక్ గౌడ్,
2. ఇల్లంతకుంట మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గా గజ్జెల రాజశేఖర్ గౌడ్
3. తంగళ్లపల్లి మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గా బత్తిని మల్లేశం గౌడ్ లను నియమించారు

జిల్లా కమిటీ లో గౌడ సంక్షేమ సంఘం
జిల్లా ఉపాధ్యక్షులు గా జాగిరి పర్శరాం గౌడ్, జిల్లా అధికార ప్రతినిధిగాలి తీగల రవీందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి గా పొన్నం శ్రీనివాస్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గా పొన్నం బాలకిషన్ గౌడ్, జిల్లా మీడియా ఇంచార్జి గా సుద్దాల శ్రీనివాస్



గౌడ్ లను నియమించారు. ఈ సందర్భంగా గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గౌరవ శ్రీ చీదుగు గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గౌడ సామాజిక వర్గా ఐక్యత కోసం, గౌడ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నందుకు వీరిని గుర్తించి ఇట్టి నియామాకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రానున్న కాలంలో గౌడ్ల సంక్షేమం అభివృద్ధి కోసం మరియు భవన నిర్మాణం కోసం సంఘం బలోపేతంకు కృషి చేయాలని కోరారు.

# మాజీ కేంద్రమంత్రి కాక సేవలు వెలకట్టలేనిది

## మాల మహానాడు నాయకుడు గీసరాజు



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 5

మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషుడు గడ్డం వెంకటస్వామి సేవలు వెలకట్టలేనివని మాల మహానాడు నాయకుడు గీసరాజు అన్నారు కాలువ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం రోజున కాక 96వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల కన్వీనర్ కాసర్ల సాంబశివరావు నాయకుడు చెవుల రాజయ్య చెవుల దేవిక రమ సువర్ణ రమ్య నిహారిక సుమలత లక్ష్మి సువర్ణ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహణ

**ముస్తాబాద్ అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ముస్తాబాద్ లో పథ సంచలన్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట ఖండ అనగా ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట, వీర్నపల్లీ ముస్తాబాద్ మండలాలకు సంబంధించిన స్వయం సేవకులు పాల్గొన్నారు, ఈ పథ సంచలన్ లో 4 మండలాల నుండి 190 మంది స్వయం సేవకులు పాల్గొని,ముస్తాబాద్ లోని పుర వీధుల గుండా , మెయిన్ రోడ్ మార్గంలో సంచలన్ సాగింది. ఈ సంచలన్ లో జిల్లా సంఘ చాలకులు నిరంజనాచారి, జిల్లా సహా కార్యవాహ పద్మా రెడ్డి, ఖండ కార్యవాహ జిల్లెల్ల కరుణాకర్ స్వయంసేవకులు మండల స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి, రాష్ట్రానికి, పార్టీకి సేవలందించిన కాకా వెంకటస్వామి



**మంథని, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :**
ఎమ్మెల్యేగా ఎంపీగా కేంద్ర మంత్రిగా కాంగ్రెస్ పార్టీ కీలక నేతగా ఈ దేశానికి ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీకి వినలేని సేవలందించిన వ్యక్తి స్వర్గీయ కాకా గడ్డం వెంకటస్వామి అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు.గడ్డం వెంకటస్వామి 96వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ఐటి, ఈసీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు  టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుల ఆదేశాల మేరకు మంథని కాక జయంతి కార్యక్రమం ఆదివారం చేపట్టినట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ ఎంపిపి కొండ శంకర్ లు మాట్లాడుతూ
కాకా గడ్డం వెంకటస్వామి  పెద్దపల్లి లోక్సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించార అని గుర్తు చేశారు.. నిజాం నిరంకుశ పాలన పై వ్యతిరేకంగా పోరాడి తొలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని బుల్లెట్ గాయాల పాలయ్యారన్నారు. మలి తెలంగాణ ఉద్యమంలో వారి పాత్ర ప్రత్యేకమైనదని సి డబ్ల్యూ సిలో తెలంగాణ గలాన్ని వినిపించినటువంటి వ్యక్తి వెంకటస్వామి అని తెలిపారు. కార్మిక నాయకునిగాకార్మికులు వారి కుటుంబాల సంక్షేమం కోసం ఆయన ఎనలేని కృషి చేశారన్నారు . కాక వెంకట స్వామి మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావుతో కలిసి ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పర్షవేణ మోహన్, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ ఖాన్, అర్థం సదానందం, పేరవేణ లింగయ్య యాదవ్, నూకల బానయ్య, ఆకుల కిరణ్, దాసరి గట్టయ్య, దొరగొర్ల శ్రీనివాస్, జాగిరి సదానందం, ఎరుకల రమేశ్ బాబు, గొల్లపల్లి శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, అక్కపక సంపత్, సాగర్, ఎరుకల సురేష్, చంద్రు విజయ్, మంథని సమ్మయ్య, బూడిద రంజిత్, మబ్బు తిరుపతి, రామెపెల్లి నాగరాజు, కోరవేన రవి, కావేటి సందీప్, కొత్త శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ అభిమానులు  పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై బార్కెడ్‌లు
# వాహనాలకు దారేది

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)




సిరిసిల్ల పట్టణంలో ప్రతినిత్యం జరిగే పోలీస్ సాధారణ వాహన తనిఖీ చెకింగ్ లో సిద్దిపేట సిరిసిల్ల ప్రధాన రహదారిపై నడిరోడ్డుపై ఇరువైపులా బార్కెట్లు అడ్డంగా పెట్టి ఆదివారం సాధారణ తనిఖీ నిర్వహించారు రోడ్డుకు ఇరువైపులా బార్కెడ్ పెట్టడం వల్ల నాలుగు చక్రాల వాహనాలకు దారి లేకుండా పోయింది ద్విచక్ర వాహనం దారులను తనిఖీలు చేస్తుండగా, పెద్ద వాహనాలు దారి లేకుండా ఇబ్బంది పడుతూ ముందుకు వెళ్లారు, పెద్ద వాహనాలకు దారి వదలుతూ చెకింగ్ చేయాలని వాహనదారులు చర్చించుకున్నారు

## జిల్లా గౌడ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా జాగిరి పరశురాములగౌడ్ నియామకం

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)



ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన జాగీరు పరశురాములగౌడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం ఉప అధ్యక్షుడిగా నియమించారు ఆదివారం రోజు ఆయనకు నియామక పత్రాలు అందజేశారు .జాగిరి పరుశురాం మాట్లాడుతూ గీత కార్మికులు బడుగు బలహీన వర్గాల కుటుంబాల కు తన వంతు సహాయంతో పాటు సామాజిక ఐక్యత కోసం సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ,గౌడ సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం భవన నిర్మాణం కోసం కృషి చేస్తాన ని అన్నారు ఆయన ఎన్నికలు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు



**ధర్మారం అక్టోబర్5 (ప్రజాజ్యోతి న్యూస్):**
మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దివంగత కాకా వెంకటస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కాకా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మంత్రి అడ్లూరి మాట్లాడుతూ నిరంతరం పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడని కాకా సేవలను కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కాకా జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. అనంతరం చౌరస్తాలో పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగి "రేసు"లో నెగ్గేదెవరు...?

- బల్మూరి వర్సెస్ ఒడితెల
- బల్మూరి వరస పర్యటనల వెనుక ఆంతర్యం ఏంటి... ?
- వర్గ విభేదాలతో సతమతమవుతున్న కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు
- వర్గ విభేదాలు లేవంటూనే వర్గాలు...
- గందరగోళంలో కార్యకర్తలు



**హుజురాబాద్, అక్టోబర్ 04, ప్రజాజ్యోతి :**
కాంగ్రెస్ అంటేనే వర్గ విభేదాలు అన్న పదానికి నిదర్శనంగా ఈ ప్రాంతం నిలుస్తుంది. హుజురాబాద్ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు తప్పడం లేదు. హుజురాబాద్ నియోజకవర్గం లో గతంలో ఇన్చార్జిగా పనిచేసిన నాయకుడు ఓవైపు... ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న నాయకుడు మరోవైపు... రాజకీయాలను చేస్తుండడంతో కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు అయోమయంలో పడుతున్నారు. పాత నాయకుని వెంట ఉండాలో... కొత్త నాయకుడు వెంట తిరగాలో... తెలియక ఈ ప్రాంత ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు పక్క నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మంత్రుల వెంట తిరుగుతూ వారి వారి పనులను చక్కబెట్టుకుంటున్నారు. ఇరు వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మధ్య ఒక భీకర యుద్ధమే కొనసాగుతుందని ఆ పార్టీ నాయకులే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇటీవల వీరవనిత తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకల సాక్షిగా ఈ వర్గ పోరు బహిర్గతమైంది. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఈ ప్రాంత రజక సంఘం నాయకుల ఆహ్వానం మేరకు హుజరాబాద్ పట్టణంలో నిర్వహించే చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు హాజరయ్యారు. బల్మూరు వెంకట్ వస్తున్న సందర్భంగా రజక సంఘం నాయకులు ఆయన ఫోటోతో ఒక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. రజక సంఘానికి చెందిన కొంతమంది వర్గానికి చెందిన నాయకులు బలుమూరు వెంకట్ ఫోటోతో ఉన్న ఫ్లెక్సీని తొలగించాలని పట్టుబట్టడంతో తప్పని పరిస్థితిలో ఫ్లెక్సీని తొలగించారు. అంతేకాకుండా ఇటీవల కమలాపూర్ మండలంలో కార్యక్రమానికి బల్మూరి వెంకట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రణవ్ ఉండగా బల్మూరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం పట్ల పలువురు పలు రకాలుగా విమర్శలు గుప్పిస్తున్నారు.

**- "సింగపూర్" వేదికగా రాజకీయం**
కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితెల ప్రణవ్ స్వంత గ్రామమైన సింగపూర్ వేదికగా కాంగ్రెస్ పార్టీ వర్గ రాజకీయాలు జరుగుతున్నాయి. ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఇంటికి వెళ్లకుండా తన మద్దతు దారులకు ఇంటికి వెళ్లి అక్కడి నుండి తిరిగి వెళ్లిపోయారు. అంతేకాకుండా ఇటీవల బలుమూరి వెంకట్ వరుస గా హుజురాబాద్ ప్రాంతంలో పర్యటన చేస్తుండడం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు మద్దతు పలకడం, ఇన్చార్జి పనితీరుపై అసంతృప్తితో ఉన్న నాయకులను, కార్యకర్తలను ప్రత్యేకంగా పిలుచుకొని మాట్లాడడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. అధిష్టానం ఆశీస్సులతోనే హుజురాబాద్ ప్రాంతంలో విస్తృత పర్యటనలు చేస్తున్నట్లు సొంత పార్టీ నాయకులే చెప్పడం విశేషం. డిసెంబర్ లో హుజురాబాద్ లో రెండవ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది.

**- ఆది నుండి అదే కథ**
హుజురాబాద్ నియోజకవర్గం ఏర్పాటు అయిన నాటి నుండి ఇప్పటివరకు 1972లో ఇందిరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి (ఓడితెల రాజేశ్వరరావు) మినహ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచిన దాఖలాలు లేవు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవకపోవడానికి వర్గ పోరు కారణమని ఈ ప్రాంత రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. 1989లో ఇండిపెండెంట్ గా బరిలో నిలిచిన కేతిరి సాయి రెడ్డి గెలుపొందారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1989– నుండి 1994 వరకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పదవిలో కొనసాగిన కేతిరి సాయిరెడ్డి ని అప్పటి కమలాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిపి వొడితెల రాజేశ్వర్ రావు కు సమీప బంధువు అయిన బొప్పరాజు లక్ష్మీకాంతా రావు ను కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో నిలిపారు. సాయి రెడ్డి మీద ఉన్న వ్యతిరేకత తో బొప్పరాజు ను హుజూరాబాద్ నుంచి, కమలాపూర్ నుంచి సాయి రెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దింపగా రెండు స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఒడితెల కుటుంబం 1989 లో కాంగ్రెస్ అభ్యర్థి గా పోటీ చేసి రెబల్ గా నిలిచిన సాయిరెడ్డి చేతిలో ఓటమి చెందడం తో అధిష్ఠాన వర్గం అండదండలు పుష్కలంగా ఉన్న రాజేశ్వర్ రావు, సాయి రెడ్డిలు హుజూరాబాద్ నుండి పోటీ చేయకుండా అడ్డు పడ్డారనే ప్రచారం ఉంది. ఆ తర్వాత 1999 లో తిరిగి సాయి రెడ్డి హుజూరాబాద్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయగా కెప్టెన్ లక్ష్మి కాంతారావు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓట్లు చీల్చడంతో మళ్లీ టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఇనుగాల పెద్ది రెడ్డి రెండవసారి సారి విజయం సాధించి మంత్రి వర్గంలో స్థానం దక్కించుకున్నారు. అనంతరం కేతిరి సుదర్శన్ రెడ్డి ని అభ్యర్థిగా బరిలో నిలిపినప్పటికీ వకుళాభరణం కృష్ణమోహన్ రావు టికెట్ ఆశించి బంగపడడంతో వర్గ పోరు మొదలై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమికి కారణమైంది. ఆ తరువాత వకులాభరణం కృష్ణమోహన్ రావును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా బరిలో నిలిపినప్పటికీ కేతిరి వర్గం మద్దతు తెలుపకపోవడంతో వకులాభరణం సైతం ఓటమి పాలయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన 2021 హుజురాబాద్ ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోని నిలిచే అభ్యర్థి లేకపోవడంతో పెద్దపల్లి కి చెందిన బలుమూరి వెంకట్ ని కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. అయినప్పటికీ పూర్తిస్థాయిలో కార్యకర్తలు మద్దతు ఇవ్వకపోవడంతో ఓటమి పాలయ్యారు. 2023 శాసనసభ ఎన్నికల్లో కష్ట సమయంలో పార్టీ అభ్యర్థిగా బల్మూరి వెంకట్ ఉన్నప్పటికీ అనూహ్యంగా ఓడితెల రాజేశ్వరరావు మనమడు ఓడితెల ప్రణవ్ ను కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. అప్పటికే ఈ ప్రాంతంలో పట్టు సాధించిన బలుమూరి వెంకట్ ను పక్కకు పెట్టి ప్రణవ్ కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ ఇచ్చారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడితెల ప్రణవ్ ఓటమి పాలయ్యారు.

**- వర్గ విభేదాలు లేవంటూనే వర్గాల ఏర్పాటు**
కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు లేవు, ఉన్నది ఒకటే వర్గం కాంగ్రెస్ వర్గం అని ఇద్దరు నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూనే వర్గ పోరుకు తెరలేపుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ హుజురాబాద్ లో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు. అధికార పార్టీకి చెందిన నాయకుని వైఫల్యంతో, వర్గ విభేదాల కారణంతో కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు ఎవరికి వారే యమునా తీరే అనే పరిస్థితిలో ఉన్నారు. ప్రతిపక్ష నాయకులతో ఉన్న సాన్నిహిత్యం అధికార పార్టీకి చెందిన నాయకులతో లేకపోవడం విడ్డూరంగా ఉంది. ఇటీవల కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రతిపక్ష నాయకునితో కలిసి భోజనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, బతుకమ్మ సంబరాల సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, హుజురాబాద్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్ ను ప్రస్తుత నియోజకవర్గ ఇన్చార్జి ఓడితెల ప్రణవ్ ఎదురుపడిన కనీసం పలకరించకపోవడం పట్ల కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు తారాస్థాయికి చేరాయని పుకార్లు షికారు కొడుతున్నాయి. కాంగ్రెస్ లో నెలకొన్న వర్గ విభేదాల్లో ఎవరు నెగ్గుతారో వేచి చూడాల్సిందే.

# వరుస వర్షాలతో నేలకొరుగుతున్న వరి పంటలు

### ఆగమవుతున్న పత్తి రైతులు - రైతున్నకు కునుకు లేకుండా చేస్తున్న వరుస వర్షాలు



**చిగురుమామిడి అక్టోబర్ 05(ప్రజా జ్యోతి)**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో ఆదివారం కురిసిన భారీ వర్షానికి చేతికొచ్చిన వరి పంటలు నేలకొరిగాయి,పలు గ్రామాల్లో ఇళ్లలోకి వరదనీరు రావడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చిగురుమామిడి మండలంలోని సుందరగిరి,పీచుపల్లి తదితర గ్రామాల్లో భారీ వర్షం కురవడంతోపాటు పెద్ద ఎత్తున ఈదురుగాలు రావడంతో వరి పంట నేలకొరిగింది.గత నెల రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలతో చేతికి వచ్చిన పత్తి పంట సైతం వైరస్ సోకి ఎండిపోయిందని బాధిత రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వర్షాలు కురుస్తుండడంతో మొక్కజొన్న పంట రైతులు నాన్న తంటాలు పడుతున్నారు.వర్షాలు కురవడంతో కూలీలు రావడం లేదని,దింతో మొక్కజొన్న చేనుపైనే మొలకెత్తుతుందని తల్లడిల్లుతున్నారు.కొన్ని వరి పంటలు పూర్తిస్థాయిలో కాక ముందే నేలకొరవడంతో వరి గొలుసు కట్టు తాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని,అయినా వరి గొలుసు నల్లబడుతుందని రైతులు దీనంగా చెబుతున్నారు.ఎన్నో ఆశలతో అప్పులు తెచ్చి పత్తి పంటలు వేస్తే సగం దిగుబడి రాకముందే పంట నష్టం జరిగిందని పత్తి రైతులు కంటతడి పెడుతున్నారు.వరుస వర్షాలతో రైతన్నలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది.వరుణ దేవ ఇక వెళ్ళిపో అంటూ రైతులు మొక్కుతున్నారు.కాగా మరో వారం రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతుంది.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూసుకోవాలి..

### ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై సాయి కృష్ణ..

**చిగురుమామిడి అక్టోబర్ 05(ప్రజా జ్యోతి)**
సమాజంలో పెరిగిపోతున్న ఆన్‌లైన్ గేమ్స్,బెట్టింగ్ యాప్స్ వంటి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎస్సై రేణికుంట సాయికృష్ణ ఆదివారం ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సాయి కృష్ణ మాట్లాడుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన తెలియని లింకును ఓపెన్ చేసి సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు.బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు.ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 100కు కాల్ చేసి పోలీసులకు తెలపాలని సూచించారు.వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దని,పోలీస్ శాఖకు బ్యాంకు ఖాతాల వివరాలు అవసరం లేదని తెలిపారు.మీకు పదేపదే ఫోన్ చేసి విసిగిస్తే మీకు అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్‌కు గుర్తు తెలియని నంబర్ల నుంచి ఫోన్ చేసి బ్యాంకు లోన్లు ఇప్పిస్తామని




చెబితే నమ్మి మోసపోవద్దు అని చెప్పారు. ఇటీవల మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన సైబర్ క్రైమ్ లపై ప్రజలకు వివరించారు.పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. యువతి యువకులు గంజాయి,మత్తుపదార్థాల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం

### భాజపా మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణ రెడ్డి



**ఇల్లందకుంట,అక్టోబర్05 ( ప్రజాజ్యోతి ):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇల్లందకుంట మండలంలో అత్యధిక స్థానాల్లో బిజెపి జెండా ఎగురవేస్తామని మండల అధ్యక్షులు బైరెడ్డి రమణ రెడ్డి అన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి గారి నేతృత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల పై ఇల్లందకుంట లో మండల స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఇల్లందకుంట జడ్పీటీసీ ప్రభారీ ఆకుల రాజేందర్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ...వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే దిశగా అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీలు, జడ్పిటిసిని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీ స్థానాలను, జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకొని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, ఎంపీ ఈటల రాజేందర్ కి కానుక ఇవ్వాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉప్పుల రమేష్,కంకణాల రవీందర్ రెడ్డి, నల్ల లింగారెడ్డి, కొత్త శ్రీనివాస్, కంకణాల సురేందర్ రెడ్డి,అబ్బిడి తిరుపతి రెడ్డి,ఇంగ్లే ప్రభాకర్, అంతం ఎల్లారెడ్డి, మట్ట పవన్, తాళ్ల పాపిరెడ్డి,ఉప్పు దుర్గయ్య, జంగం సమ్మయ్య, జోడు సంపత్, బండి రమేష్,ఇంగ్లే రమేష్, పలకల కిషన్ రెడ్డి, గురుకుంట్ల సంజీవ్, జలపతి, శ్రీధర్,చదువు సాయిరెడ్డి, గొర్రె ఓదెలు, తిప్పరబోయిన సమ్మయ్య,శ్రీరాముల రమేష్, మద్దూరి మల్లేష్, ఏనుగు సురేందర్ రెడ్డి, రాజా అంఖుషవాలి, మొత్కూరి మహేష్,రవీందర్, రాయమల్లు, స్వామి దాస్,మాదాసు మొగిలి, శానబోయిన శ్రీనివాస్,రామ్ శివ, రవి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...

# చిన్నముల్కనూర్ లో కొండచిలువ

### రాత్రి 10గంటల సమయంలో ప్రధాన రహదారి పక్కన ప్రత్యక్షం



**చిగురుమామిడి అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామంలోని మరి చెట్టు వద్ద రాత్రి 10గంటల సమయంలో కొండచిలువ పిల్ల ప్రధాన రహదారిపై ప్రత్యక్షమైంది.అటుగా వెళ్తున్న చిన్న ముల్కనూర్ గ్రామస్తులకు కొండచిలువ కంటపడింది.వెంటనే తమ మొబైల్ లో వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా వైరల్ అవుతుంది. ప్రధాన రహదారిపై ప్రత్యక్షమైన కొండచిలువ చెట్ల పొదల్లోకి వెళ్లిందని గ్రామస్తులు చెబుతున్నారు.రాత్రి 10గంటలకు కంటపడడంతో దాన్ని పట్టుకోవడం కష్టంగా మారిందని యువకులు చెబుతున్నారు.ముల్కనూర్ గ్రామంలో కొండచిలువ ఉందన్న సమాచారం తెలియడంతో పలువురు భయాందోళనకు గురవుతున్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేత



**జమ్మికుంట, అక్టోబర్05 ( ప్రజాజ్యోతి ):**
హుజురాబాద్ నియోజకవర్గంలో అన్ని మండలాలకు, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులకు నియమిస్తూ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ నియామక పత్రాలు ఆదివారం అందజేశారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఉత్తర్వుల మేరకు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ మండల, పట్టణ అధ్యక్షుల కి కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు, కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు నరెడ్ల వినోద్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.. హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి కృష్ణా, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు బండి పవన్, జమ్మికుంట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు రాచపల్లి రాజకుమార్, వీణవంక కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు ఆవల రామకృష్ణ, ఇల్లందకుంట కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు గంధం రవీందర్, కమలాపూర్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు శనిగారపు రమేష్ కుమార్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ కి, జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు కి నూతనంగా నియామకం అయిన అధ్యక్షులు వారి నియామకానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోనరావుపేట మండలంలో వెహికిల్ చెకింగ్ స్పెషల్ డ్రైవ్




**కోనరావుపేటబీఅక్టోబర్.05(ప్రజా జ్యోతి)**
కోనరావుపేట మండల పరిధిలో ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక వాహన తనిఖీ (డ్రంక్ . డ్రైవ్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మైనర్లకు వాహనాలు ఇచ్చి నడపించేవారిపై కేసులు నమోదు చేస్తామ న్నారు.. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ వంటి అవసరమైన డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలన్నారు.రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి సూచించారు.

## బీజేపీ గెలుపు లక్ష్యంగా కృషి చేయాలి



**కోనరావుపేట: అక్టోబర్.05(ప్రజా జ్యోతి)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు దిశా నిర్దేశం, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి ఎజెండాగా ముందుకెళ్లాలని అన్నారు. బూత్ స్థాయి నుంచే బిజెపి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోల కృష్ణస్వామి, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, నాయకులు పురుషోత్తం రావు, తిరుపతి తిరుపతి గౌడ్, రవీందర్ గౌడ్, వెలిశాల రవీందర్, ఆసరి దేవరాజ్, అనిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు పాడి ఆవు మృతి

**ఇల్లందకుంట,అక్టోబర్05 ( ప్రజాజ్యోతి ):**



పిడుగుపాటుకు ఆవు మృతి చెందిన ఘటన ఇల్లందకుంట మండలంలోని వాగొడ్డు రామన్నపల్లి లో చోటు చేసుకుంది. ఆదివారం మధ్యాహ్నం 2గంటల సమయంలో పెద్ద పెద్ద ఉరుములు, మెరుపులతో ఒక పెద్ద పిడుగు పడి చింతం శ్రీనివాస్ అనే రైతు చింత చెట్టు కింద ఉన్న ఆవు పై పిడుగు పడి మృత్యువాత పడింది. ఆవు మృతి చూసి రైతు కన్నీరుమున్నీరుగా ఆవేదన వ్యక్తం చేశారు.

## చీటీ లింగారావు దినకర్మల పాల్గొన్న మాజీ మంత్రి సుద్దాల దేవయ్య తోట ఆగయ్య



**ముస్తాబాద్ అక్టోబర్ 5 ( ప్రజా జ్యోతి )**
ముస్తాబాద్ మండల్ గూడూరు గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ మాజీ సర్పంచ్ చీటీ వెంకట నర్సింగ రావు తండ్రి చీటీ లింగారావు దినకర్మలో పాల్గొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి సుద్దాల దేవయ్య తోట ఆగన్న మరియు ప్యాక్స్ చైర్మన్ జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి మరియు సెస్ డైరెక్టర్ వరస కృష్ణ హరి మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుళ్ళపల్లి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# వాయిదా పడ్డ జమ్మికుంట బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

### సమావేశానికి డుమ్మా కొట్టిన నాయకులు - ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, అక్టోబర్ 5 (నినాదం)**
హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి శనివారం ఆదివారం రెండు రోజులు నియోజకవర్గంలోని పలు మండలాలలో ముఖ్య నేతలతో కలిసి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో గల వేదికలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు జమ్మికుంట పట్టణంలోని ఎం పీ ఆర్ గార్డెన్ లో జమ్మికుంట మండల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే కనీసం కొంతమంది కూడా కార్యకర్తలు హాజరు కాకపోవడంతో నాయకులపై కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేసి ఎమ్మెల్యే అక్కడి నుండి సమావేశం రద్దుచేసి అర్ధాంతరంగా వెళ్లిపోయారు.

**నాయకులు కార్యకర్తలపై మండిపడ్డ ఎమ్మెల్య కౌశిక్ రెడ్డి :**
ఆదివారం నిర్వహించిన సమావేశానికి జమ్మికుంట పట్టణ మండల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలి రాక పోవడంతో వారిపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారని సమాచారం. మీ గెలుపు కోసం నేను వస్తే వర్షం పడుతుందన్న నేపంతో సమావేశానికి రాకపోవడం బాగాలేదని చాలా ఘాటుగా విమర్శిస్తూ సమావేశంలో ఐదు నిమిషాలు కూడా ఉండకుండా వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. మళ్లీ మరోసారి సమావేశం ఏర్పాటు చేసుకుందామని ఆగ్రహంతో వెళ్లిపోయినట్లు స్థానిక బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు చర్చించుకుంటున్నారు..

# మహిళా మృతి హత్యగా అనుమానం

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 05,ప్రజాజ్యోతి**
కరీంనగర్ విద్యారణ్యపురిలో నివాసం ఉంటున్న సిరిపురం చంద్రకళ(35) అనే మహిళ గుండెపోటుతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది,తన కూతురు మృతి పై అనుమానాలు ఉన్నాయంటూ మృతురాలి తండ్రి శ్రీరామ రంగస్వామి ఆదివారం కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు,రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శ్రీరామ రంగస్వామి అనే వ్యక్తి తన కూతురును ఆదిలాబాద్ కు చెందిన సంతోష్ తో వివాహం చేశాడు, వారికి ఒక కుమారుడు ఉన్నాడు,చంద్రకళతో భర్త కుటుంబ సభ్యులతో తరచు గొడవలు జరిగడంతో ప్రస్తుతం భార్యాభర్తలు విద్యారణ్యపురి లో ఉంటున్నారు, శనివారం రాత్రి చంద్రకళకు ఫిట్స్ రావడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు, ఆదివారం ఉదయం గుండెపోటుతో మరణించినట్లు చంద్రకళ భర్త తెలపడంతో కూతురు మృతి పై అనుమానాలు ఉన్నాయంటూ పోలీసులకు మృతురాలి తండ్రి ఫిర్యాదు చేశాడు,తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు,

# ఇల్లందకుంట మండలం బిఆర్ఎస్ కంచుకోట

**వందల కోట్లతో హుజురాబాద్ అభివృద్ధి చేసింది ముమ్మాటికి కేసీఆరే**

**ఒకే అభ్యర్థిని నిలబెట్టి గెలిపించుకుందాం**



**ఇల్లందకుంట,అక్టోబర్05 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలం బిఆర్ఎస్ కు మొదటి నుంచి కంచుకోటనే అని రాబోయే అన్ని ఎన్నికల్లో ఇల్లందకుంట మండలం క్లీన్ స్వీప్ చేస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలం చిన్నకోమటిపల్లి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజుగా చేయాలని తపనతో రైతులను గుండెల్లో పెట్టుకొని చూసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాపాడుకున్నాడని అన్నారు .హుజురాబాద్ నియోజకవర్గానికి కెసిఆర్ వందల కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం లో కనీసం తట్టెడు మన్ను కూడా పోయలేదని అన్నారు. ముఖ్యంగా రైతుల విషయంలో మరి దారుణంగా తయారైందని 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, రైతుబంధు రైతు బీమా విషయంలోనూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి లతోపాటు మున్సిపల్ ఎన్నికల్లోను హుజురాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ జండా ఎగరవేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల తొమ్మిది నుంచి ఎంపీటీసీ, జడ్పిటిసిల నామినేషన్ ప్రక్రియ మొదలుపెడదామని అన్నారు. ఒక్కో గ్రామం నుంచి బిఆర్ఎస్ సైనికులంతా కలిసి ఒకే అభ్యర్థిని సూచించాలని అభ్యర్థి కోసం కష్టపడి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో వైస్ చైర్మన్ కొంరెల్లి, మాజీ యంపిపి సరిగొమ్ముల పావని - వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, మాజీ వైస్ ఎంపీపీ చొక్కా రంజిత్, గణపతి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

# కరీంనగర్ లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల పథ సంచలన్

**ఈ విజయదశమి తో ఆర్ఎస్ఎస్ 100 ఏళ్లు పూర్తి - ఆర్ఎస్ఎస్ పుట్టిందే మాతృభూమి సేవ కోసం**



**కరీంనగర్,అక్టోబర్ 05, (ప్రజాజ్యోతి)**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం సాయంత్రం కరీంనగర్ లో భవ్యమైన పథ సంచలన్ నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల మీదుగా సాగిన ఈ రూట్ మార్చ్ లో వందలాది స్వయం సేవకులు కవాతులో పాల్గొని, టిటిడి కళ్యాణమండపం వరకు ప్రదర్శనగా కొనసాగారు. అనంతరం అక్కడ జరిగిన సమావేశానికి తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ జీ ముఖ్య అతిథిగా హాజరై స్వయం సేవకులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,1925 విజయదశమి రోజున మహారాష్ట్రలోని నాగపూర్ లో డాక్టర్ కేశవ్ రావు బలి రామ్ పంత్ హెడ్గేవార్ (డాక్టర్ జీ) పదిమంది చిన్నారులతో ఆర్ఎస్ఎస్ ను స్థాపించారని గుర్తుచేశారు. అప్పటినుంచి ఆర్ఎస్ఎస్ నేడు కోట్లాది స్వయం సేవకులతో దేశంలోనే అతిపెద్ద జాతీయవాద సంస్థగా ఎదిగిందని అన్నారు. ఈ విజయదశమి తో ఆర్ఎస్ఎస్ 100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా దేశవ్యాప్తంగా శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఆయన మరింతగా మాట్లాడుతూ,ఒకనాడు మహారాష్ట్రకే పరిమితమైన ఆర్ఎస్ఎస్ నేడు దేశంలోని ప్రతి రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామానికి విస్తరించిందన్నారు. సర్ సంఘచాలకులు, ఇతర పెద్దలు తమ జీవితాలను ధారపోసి ఆర్ఎస్ఎస్ ను మహా వృక్షంలా విస్తరింపజేశారని అన్నారు. ఆర్ఎస్ఎస్ పుట్టిందే మాతృభూమి సేవ కోసం అని స్పష్టం చేశారు.హిందువులను మతంగా కాక, జీవన విధానంగా భావిస్తూ, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ కోసం, సమాజ సేవ కోసం ఆర్ఎస్ఎస్ నిస్వార్థంగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.శతాబ్ది ఉత్సవాల భాగంగా "పంచ పరివర్తన్" లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ప్రతి స్వయం సేవకుడు ఐదు ముఖ్య అంశాలను ఇంటింటికి చేరవేస్తున్నారని చెప్పారు. ఆర్ఎస్ఎస్ దేశానికి పవర్ హౌస్ లాంటిదని, వ్యక్తి నిర్మాణం ద్వారా సమాజ నిర్మాణాన్ని సాధించే లక్ష్యంతో పనిచేస్తుందని వివరించారు.హిందూ సమాజాన్ని సంఘటితం చేసి, భారతదేశాన్ని ప్రపంచ గురువు స్థానంలో నిలపడం ఆర్ఎస్ఎస్ ధ్యేయమని కాచం రమేష్ జీ స్పష్టం చేశారు.

# చెట్లలో ఇరుక్కున్న విద్యుత్ తీగలు

**ప్రమాదంలో ప్రజల ప్రాణాలు**

**గ్రామస్థుల ఆందోళన,విద్యుత్ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**





**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 5ః**
రేగొండ మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు చెట్ల మధ్య ఇరుక్కుపోయి ప్రమాద పరిస్థితులు నెలకొన్నాయి.రేగొండ మండల కేంద్రంలోని రావులపల్లి గ్రామంలో గ్రామ రహదారుల పక్కన పెరిగిన చెట్లు తీగలను తాకి ఉండటంతో వర్షాకాలం రాగానే ప్రజల భద్రత ప్రశ్నార్థకమవుతోంది.వెలుగును ఇచ్చే విద్యుత్, జాగ్రత్తలేని పరిస్థితుల్లో ప్రాణాంతకంగా మారవచ్చని ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు చూపిస్తున్నాయి.కానీ గ్రామాల్లో పాత తీగలు చెట్ల మధ్యగా సాగిపోతున్నా, సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.తాజాగా తీసిన చిత్రాల్లో స్పష్టంగా కనిపించినట్లుగా, కొన్నిచోట్ల విద్యుత్ తీగలు చెట్ల కొమ్మల మధ్యగా పయనిస్తున్నాయి.గాలివానలు, వర్షాలు లేదా చెట్లు తడిసిన సందర్భాల్లో తీగలు షార్ట్ సర్క్యూట్ అయి స్పార్కులు పడి,చెట్లకు తగిలినవారికి ప్రమాదం సంభవించే అవకాశముంది.రోజూ ఈ రహదారుల మీదుగా పిల్లలు, వృద్ధులు, రైతులు వెళ్తుంటారు. చెట్లకు తగిలిన తీగలు చాలా ప్రమాదకరం.మేము ఇప్పటికే విద్యుత్ శాఖకు పలు సార్లు సమాచారం ఇచ్చాం కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.అధికారులు వెంటనే వచ్చి చెట్ల కొమ్మలను కత్తిరించి లైన్లను సురక్షితంగా మార్చాలి" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ శాఖ అధికారులు గ్రామ స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, చెట్లకు తగిలిన తీగలను గుర్తించి కత్తిరించాలి.ముఖ్యంగా వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం అత్యవసరం అని వారు పేర్కొన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని గ్రామ పెద్దలు కోరుతున్నారు."ప్రమాదం జరిగి ప్రాణాలు పోయాక కదిలే విధానం కాకుండా,ముందుగానే చర్యలు తీసుకుంటే ప్రజల ప్రాణాలు రక్షించవచ్చు" అని వారు హెచ్చరించారు.గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తూ,విద్యుత్6 శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని చెట్లలో ఇరుక్కున్న తీగలను తొలగించి, భద్రతా ప్రమాణాలను పాటిస్తే ప్రజల ప్రాణాలు, ఆస్తులు సురక్షితంగా ఉంటాయని తెలిపారు.



# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**ఇబ్బందులకు తావులేకుండా ఈవో పర్యవేక్షణ**



**వేములవాడ, అక్టోబర్ 5, (ప్రజాజ్యోతి):**
వేములవాడ రాజన్న ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. సెలవుదినం కావడంతో ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, స్వామి వారికి ప్రీతికరమైన కోడె మొక్కు చెల్లించుకునేందుకు క్యులైన్లలో బారులు తీరారు. కోడె మొక్కు చెల్లించుకున్న అనంతరం స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఆలయంలో కుంకుమ పూజలు, కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలు నిర్వహించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రమాదేవి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టారు.

# రాజన్న సేవలో ఎస్పీ మహేష్ బి గితే



**వేములవాడ, అక్టోబర్ 5, (ప్రజాజ్యోతి)బీ**
వేములవాడ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం ఎస్పీ మహేష్ బి గితే దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. దర్శనంఅనంతరం కళ్యాణ మండపంలో అర్చకులు ఎస్పీకి స్వామివారి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేసి, ఆశీర్వచనం చేశారు.

# నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభం

**రాజశేఖర్ ను సన్మానించిన ఎమ్మెల్యే**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 5**




పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ ను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదివారము రోజున ప్రారంభించారు ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ ను శాల్వాతో ఎమ్మెల్యే విజయరామరావు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చికిత్స పొందుతున్న సంకీర్తనను పరామర్శించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 5:**
కాలువశ్రీరాంపూర్ మండల ంలోని ఆరెపల్లె గ్రామానికి చెందిన కాంతారా సంకీర్తన అనారోగ్యంతో రిహ బిజీ టేషన్ సెంటర్లో గత కొంతకాలంగా చికిత్స పొందుతుంది బాధితురాలిని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆదివారం రోజున పరామర్శించి ఆరోగ్య బాగోవులను అడిగి తెలుసుకున్నారు ఈయన వెంట పెగడపల్లి మాజీ సర్పంచ్ తదితరులు ఉన్నారు